తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
03 జూలై 2025
పేజీలు : 08

# అక్రమ ఇసుక రవాణా



## అంతా.. 'గోపాలుడి' బాధ్యత..!

- ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...
- చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు... వారికి కనుసన్నుల్లోనే అంత..
- ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో ఇసుక దందా...
- గతంలో కొత్తూరు వీఆర్ఏ పై దాడి..
- 'ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించిన గోపాలుడు'
- గోపాలం చేతిలోనే నాలుగు మండలాల స్థాయి అధికారులు.. అందరికీ నెలవారి మాములు..
- అనుకున్నదానికంటే అధికంగా వసూళ్లు
- లబ్ధిదారులకు తప్పని ఆర్థిక భారం

పర్వతగిరి, జూలై 02 (జనం సాక్షి) : ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 400 చదరపు అడుగుల్లో నిర్మించుకునే ఒక్కో ఇంటికి 24 క్యూబిక్ మీటర్లు అంటే 8 ట్రాక్టర్ల ఇసుక వే బిల్ లేకుండా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బేస్‌మెంట్ లెవల్లో 2, రూఫ్ లెవల్లో 2, స్లాబ్ లెవల్లో 2, ఫినిషింగ్ లెవల్లో మరో 2 ట్రిప్పులు అందించాల్సి ఉంటుంది...ప్రస్తుతం మండలంలోని ఆకేరు వాగు నుండి రోల్లకల్ నారాయణపురం నుంచి ఇసుక పొద్దంతా యథేచ్ఛగా తరలిస్తున్నారు. అధికారులు పట్టుకుని పరిశీలిస్తేనే అది అక్రమమా..? సక్రమమా..? అనేది వెలుగులోకి వస్తుంది.

అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను పరిశీలించి అవసరమైన మేరకు కూపన్లు జారీ చేయాలి. లబ్ధిదారులకు ఇసుక అవసరం ఉన్నట్టు సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్లు కూడా అటెస్టేషన్ చేయాలి.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేరు చెప్పి పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులను అన్నిచోట్ల అడ్డగించే పరిస్థితి లేదని స్వయంగా అధికారులే ఒప్పుకుంటున్నారు.మండల అధికారులు ఆకేరు వాగులో



ఇసుక రవాణాపై రెవెన్యూ, మైనింగ్ సిబ్బందిని నియమించాల్సి ఉండగా పట్టింపులేని విధంగా ప్రవర్తించడం విడ్డూరం అని స్థానికులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అంటున్నారు. మూడు నుండి నాలుగు కిలోమీటర్ల దూరం లేని గ్రామాలకు కూడా ఐదు వేల నుండి 5500 వరకు అమ్మడం గమనార్హం. ఇటీవల అదే రోల్లకల్ గ్రామంలో దేవస్థాన నిర్మాణానికి ఒక ట్రిప్పు పోయమంటే కూడా పోయలేని స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు లను ధిక్కరించి గ్రామం మీదుగా రోజు వందల కొద్ది ట్రిప్పులు వెళు_న్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. రోల్లకల్, నారాయణపురం ఇసుక రీచులకు సంబంధించి వందల ట్రాక్టర్లు నడుస్తుండగా వాటిపై ఓ సిండికేట్ని సృష్టించి ఒక్కో టాక్టర్ వద్ద నుండి 2000 రూపాయలు వసూలు చేసి పర్వతగిరి, సగెం, రాయపర్తి, నెక్కొండ మండల అధికారులకు ఇస్తున్నామని జెసిబి టాక్టర్ల యజమానులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇదే సిండికేట్కు చెందిన వ్యక్తి గతంలో రాయపర్తి మండలంలోని కొత్తూరు వీఆర్ఏ పై ఇసుక అక్రమంగా వాగులోకి రాగ అతనిపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయించారు. మండలంలోని అధికార పార్టీ నాయకులు జిల్లా అనుసంధాన నాయకులు నియోజకవర్గ అధికార నేతలు పేర్లు చెప్పుకుంటు ఇసుక దందా మూడు పూవులు ఆరుకాయలుగా నడుస్తుంది.ఈ విషయంలో అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని అక్రమ ఇసుక దందాను అరికట్టడమే కాకుండా లబ్ధిదారులకు కిలో మీటరుకు కొంత చొప్పున రవాణా చార్జీలు నిర్ణయిస్తే లబ్ధిదారులకు కొంత ప్రయోజనం ఉంటుందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రెండు వందల ట్రిప్పుల ఇసుక అక్రమ డంపింగ్

పర్వతగిరి మండలంలోని రోల్లకల్ గ్రామపంచాయతీ వెనుకాల అదే గ్రామానికి చెందిన వ్యక్తి రెండు వందల ట్రిప్పుల ఇసుక అక్రమంగా డంపింగ్ చేశారని అధిక ధరకు అమ్మాలని చూస్తున్నారని దానిని వెంటనే సిజ్ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి నామమాత్రపు రుసుముతో ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

### అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఇటీవలే అందింది.ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి అధిక ధరలకు ఇసుక అమ్మితే కేసులు నమోదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి సూచించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పారదర్శకంగా నడుస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి ఒక్క తప్పు జరిగిన గాని సహించేది ఉండదని హెచ్చరించారు.

### ఇసుక అక్రమ నిలువలపై చర్యలు తీసుకుంటాం : పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి

అక్రమ ఇసుక నిలువలు చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాం నాది కాదు నిలువలను గుర్తించి వాటిని సీజ్ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సరఫరా చేస్తాము.

# పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనం పట్టివేత

**ఏటూరునాగారం, జూలై 02(జనంసాక్షి) :** అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని ఏటూరునాగారం పోలీసులు పట్టుకున్నారు. బుధవారం రోజున ఉదయం సమయంలో ఏటూరునాగారం చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, కూరగాయాల ట్రెల తో వస్తున్న డీసీఎం వాహనం టిఎస్ 07యుఎన్1227 అనుమానస్పదంగా కనిపించచడంతో అట్టి వాహనాన్ని ఆపి తనికీ చేయగా అందులో అక్రమంగా 28 పశువులను తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. వెంటనే పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి అట్టి డీసీఎం వాహనాన్ని ఏటూరునాగారం పోలిస్ స్టేషన్ తరలించడం జరిగింది.



నిందితుల వివరములు : కంబాలపల్లి రమేష్ ఆర్/ఓ తక్కలపల్లి గ్రామం రంగారెడ్డి జిల్లా, హరికృష్ణ హరిజన్ ఆర్/ఓ దేంగా కూడా నవరంగ్పూర్ ఒడిస్సా, సత్తూరి రామకృష్ణ ఆర్/ఓ హైదరాబాద్ అనే ముగ్గురు వ్యక్తులు ఓరిస్సా రాష్ట్రం నవరంగ్ పూర్ నుండి హైదరాబాద్ కు పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. కాగా పశువులను అక్రమంగా తరలిస్తు పట్టుబడిన ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాజ్‌కూమార్ తెలిపారు.

# కాటాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ మరియు మంత్రి సీతక్క కి విజ్ఞప్తి
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్

**ములుగు/తాడ్వాయి,జూలై 2(జనం సాక్షి):** తాడ్వాయి మండలం కటాపూర్ గ్రామం లో గత ప్రభుత్వం 2023 సంవత్సరం జూన్ 30న మేడారం లో అప్పటి శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అప్పుడు ఎమ్మెల్యే ఇప్పటి మంత్రి సీతక్క చేతుల మీదుగా అక్కడ పేదలకు ఒకరికి 75 గజాల చొప్పున 108 మంది కి పట్టాలు ఇవ్వడం జరిగిందనివారు అందరు ఎస్సీ,ఎస్టీ,బీసి మైనారిటీ పెదలే అని అన్నారు.అప్పటి నుండి స్థలాలు



కేటాయించకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం తో నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మంత్రి సీతక్క మరియు కలెక్టర్ చొరవ చూపి బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్ మంత్రి కి జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.గత రెండు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ బాధితులు తిరిగిన పట్టించుకొకపోవడం తోనే పోరాటాలు జరుగుతున్నాయని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలనీ రవిగౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్ కోరారు.

# కిషన్ రావు పల్లిటు భూపాలపల్లి రోడ్డుకు హద్దులు

- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు
- మాజీ ఎంపిపి మాలహల్ రావు



**మల్హర్,జులై 02(జనంసాక్షి):** మాలహర్ రావు మండల ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది అని మాజీ ఎంపిపి మలహాల్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ తెలంగాణ ఐటి, పరిశ్రమలు, శాసన సభవ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పారెస్ట్ అధికారులు కిషన్ రావు పల్లి టు భూపాలపల్లి అటవీ మార్గంలో రోడ్డు కు బుధవారం రోజున అటవీ శాఖ అధికారులు హద్దులు వేశారు అని మాజీ ఎంపిపి మాలహల్ రావు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు.కిషన్ రావు పల్లి అటవీ మార్గం రోడ్డు విషయంలో ఎందరో ఎన్నో మాటలు, మరి కొందరు అంత వట్టిదే అని, పేపర్ కె పరిమితమా, ఫారెస్ట్ అనుమతులే రాలే అని బిఆర్ ఎస్ నాయకులు గాగ్గోలు పెట్టారు. ఇప్పుడు ఏమైంది అని అన్నారు. అలాంటి వారికీ చెంప పెట్టు ఈ రోడ్డు శంకుస్థాపన, రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు హద్దులు వేయడమే నిదర్శనం అని అన్నారు. రోడ్డు విషయంలో అవాకులు చేవకులు మాట్లాడినా వారికీ మంచి గుణపాఠం అని మలహాల్ రావు పేర్కొన్నారు. మల హార్ రావు మండలం అభివృద్ధి కి పాటు పడుతున్న మంత్రి శ్రీధర్ బాబు కు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఫారెస్ట్ అధికారులు ఎప్‌డిఓ అప్పల కొండయ్య, జిల్లా రేంజ్ అధికారి నరేష్, కొయ్యురు రేంజ్ అధికారి రాజేశ్వర రావు, ఆర్ఎన్ బిఎఈ అభినాష్, బిట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, మాజీ ఎంపిపి చింతలపల్లి మాలహల రావు పాల్గొన్నారు.

# శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జులై 2 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన పరకాల పట్టణానికి చెందిన ఏకు శ్రీవాణి కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుధవారం ఉదయం పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీవాణి ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అని అన్నారు.ఈ ఘటనపై అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగకుండా పూర్తి విచారణ చేసి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో గురుకుల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయన్నారు.అయిన గాని ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు.అదే విధంగా ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ గారితో మాజీ ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు.గురుకుల పాఠశాలను ఒకసారి సందర్శించి మిగతా పిల్లలకు మనోధైర్యం కల్పించాలని,ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.

# ఇసుక లోడింగ్ చేస్తలేరని లారీ డ్రైవర్లు ప్రధాన రహదారిపై నిరసన





**మహదేవపూర్: జూన్ 2 (జనంసాక్షి):** లారీలు బెగ్లూర్ 1ఇసుక క్వారీకి వచ్చి 8 రోజులు గడుస్తున్నప్పటికీ లారీలకు ఇసుక లోడింగ్ చేయడం లేదని క్వారీకి సంబంధించిన కాంట్రాక్టర్ కానీ టీజీఎండిసి పిఓ పట్టించుకోవడంలేదని సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్లు మహదేవపూర్ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమము చేపట్టినారు.ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు రోడ్డుపై బెటాయించి నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ.బెగ్లూర్ 1ఇసుక క్వారీకి లారీలు ఇసుకలోడుకోవచ్చు 8 రోజులు గడుస్తున్నప్పటికీ కానీ ఆ క్వారీకి చెందిన కాంట్రాక్టర్ కాని టిఎస్ ఎండిసిపిఓ కానీ ఇసుక లోడింగ్ చేయడం లేదని బుధవారం రోజున లారీ డ్రైవర్లంతా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చినట్లు డ్రైవర్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఏమీ ఉండదని పోలీసులు తెలుపగా డ్రైవర్లకు సరైన సమాధానం దొరకకపోవడంతో మహదేవపూర్ ప్రధాన రహదారిపై లారీ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేస్తు క్వారీలో ఉన్న లారీలు ఇసుకలోడు చేయాలంటూ రహదారిపై బెటాయించారు.కొద్దిసేపు వచ్చి పోయే వాహనాలు నిలిచిపోయినవి. లారీ డ్రైవర్లు రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఎస్సై పవన్ కుమార్‌కు సమాచారం తెలవగానే సంఘటన స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్లకు సమాధానం చెప్పి టీజీఎండిసి పీఓతో మాట్లాడుతానని డ్రైవర్లకు చెప్పి ఆందోళనను విరమింపజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో 200 లారీ మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి-ఆడే గజేందర్



**నెరడిగొండ జూలై2(జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు బూత్‌స్థాయి బాధ్యులు సిద్ధంగా ఉండాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.బుధవారం రోజున మండల క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు నాయకులుతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు .సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు కార్యకర్తలదేనన్నారు.బోథ్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు ముఖ్య నాయకులుకార్యకర్తలందరూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలను, అభివృద్ధిని వివరిస్తూ పనిచేయాలని శ్రేణులకు సూచించారు.ఈ సమావేశంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి వైస్ చైర్మన్%ు%నేరడిగొండ మండల కన్వీనర్ ఆడే వసంత్ తలమడుగు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు గొర్ల రాజు యాదవ్ నారాయణ సింగ్ తలమడుగు మండల కన్వీనర్ మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్ భీంపూర్ మండల కన్వీనర్ అశోక్ తాంసి మండల కన్వీనర్ కొడల నారాయణ గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరుణాకర్ సిరికొండ మండల కన్వీనర్ షేక్ ఇమామ్ బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి వివిధ మండల కార్యకర్తలు నాయకులు యువ నాయకులు పాల్గొనారు.

# సామాజిక సేవకుడు భూపాల్ రెడ్డి బర్త్‌డే



**బచ్చన్నపేట,జూలై2(జనంసాక్షి):** నేటి సమాజంలో మానవత్వ విలువలు కనుమరు గయ్యాయి ఒకరికి ఒకరు సహాయం చేయడంలో విఫలం ఐతున్న రోజుల్లో పేదవారి పెళ్లికి పుస్తె మట్టలు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం.అన్ని వర్గాల పేదలకు ఆప దలో మేము ఉన్నామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సహాయం చేస్తున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్. నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు ఆముదాల భూపాల్ రెడ్డి బచ్చన్న పేట మండలంతో పాటు ఇతర మండలాలలో ఫౌండేషన్ ఆదేశాల మేరకు సామాజిక సేవ చేస్తున్న టువంటి ఆముదాల భూపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలు ప్రజా సంఘాలు వాస్విక్ ఫౌండేషన్ సేవలు తీసుకున్నటువంటి కుటుంబ సభ్యులు భూపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్‌లో చేరి పేదవారికి సేవ చేయడంలో ఎంతో సంతోషమని మానవ సేవే మాధవసేవ అని భూపాల్ రెడ్డి తెలిపారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

# చేసిన మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 02 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలోని 5వ వార్డు లో రాజారపు రాజు,9వ వార్డులో శ్రీ రామోజు కేదారి ఇటీవల మృతి చెందడం జరిగింది. విష యం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని మృతులకుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఇరువురి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డితో పాటు మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు,మారపాక కిషన్ కుమార్ , మారపాక ప్రభుదాస్,మారపాక ప్రభాకర్, మారపాక రామచందర్, మారపాక శ్రీనివాస్, మారపాక సంపత్, ఉమ్మగోని రాజు,శ్రీరామోజు ఆంజనేయులు,అక్కనపల్లి వెంకటయ్య,అక్కనపల్లి సత్తయ్య, అక్కెన పల్లి బుచ్చయ్య, కుంబోజు గౌరేష్, బలిజ రాజు, నాగరాజు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### మొహరం ఉత్సవానికి

# ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,జూలై 02(జనంసాక్షి):** మొహరం పండుగ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని మొహరం ఉత్సవ కమిటీ వినతి మేరకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కమిటీ సభ్యులకు అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకులా రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి, బందెల బాలరాజ్,గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్,ఎండీ యూసఫ్,దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య,మండల పార్టీ ముఖ్య నాయకులు కసరబోయిన రాజు,బండి లింగయ్య,సంకినేని ఎల్లస్వామి,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి, కసర బోయిన కుమార్,బల్లెం యాదగిరి,కుంట రాంబాబు,పెద్దగోని ప్రసాద్,బండారి అశోక్,గుడ్ల గురునాథం,ఉబ్బని మధు,మైస వెంకటేశం,చందు లక్ష్మన్, అస్గర్, ఖాజా, మామిండ్ల అశోక్,వాజీద్,ఐత జంపి,పిరని రాజు,గారేనరేష్,గుండె రాకేష్, పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**చెన్నారావుపేట, జూలై 2(జనంసాక్షి):** చెన్నారావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యుడు కందికొండ రాజు(35) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. చెన్నారావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి ఉపేందర్ అతని మృతదేహం పై పూల మాల వేసి నివాళులర్పించారు. అతని భార్య, ముగ్గురు కుమార్తెలు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట చెన్నారావుపేట గ్రామ సంఘం అధ్యక్షులు తెప్ప రమేష్, బండి శ్రీను, చెట్టబోయిన శ్రీను, వీరేంద్రనాథ్, విజేందర్, వినోద్, మహేష్, వీరస్వామి, కుమారస్వామి, సదానందం, కోటి, చేరాలు ఉన్నారు.

## బైక్ అదుపుతప్పి ఒకరి మృతి



**బెల్లంపల్లి, జులై 2, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం జోగాపూర్ మత్తడి వాగు బ్రిడ్జి వద్ద బైక్ అదుపుతప్పి బోయ నవీన్ (23) మృతి చెందినట్లు నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర సిరోంచ తాలూకా పెంటుపాకకు చెందిన బోయ నవీన్ ఏడాది క్రితం నెన్నెల మండల కేంద్రానికి చెందిన పల్ల మాధురిని వివాహం చేసుకున్నాడని, మాధురికి ఆరోగ్యం బాగా లేక 20 రోజుల క్రితం తల్లిగారింటికి వచ్చింది. బుధవారం వాడ పండగ ఉంది. పండగ మాధురిని తీసుకొని వెళ్ళడానికి బయలుదేరి అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా బైక్ నడుపుకుంటూ వచ్చే క్రమంలో నెన్నెల మండలం జోగాపూర్ మత్తడి వాగు బ్రిడ్జి వద్ద బైక్ అదుపుతప్పి బ్రిడ్జి సిమెంట్ పోల్‌కు గుద్దుకొని బ్రిడ్జిపై నుంచి పడి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జోగాపూర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెం దారని సమాచారం రావడంతో తన భర్త అతి వేగంగా, అజగ్రత్తగా నిర్లక్ష్య ంగా బైక్ నడిపి ప్రమాదంలో మృతి చెందాడని మృతుని భార్య మాధురి ఇచ్చిన పిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, జులై 2, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు 347వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత, షేక్ ముఖ్బుల్ ఉన్నిసా జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు సంగీత్ మొబైల్స్ బెల్లంపల్లి సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సంగీత్ మొబైల్స్ సలీమ్, దాత కుటుంబసభ్యులు, సిబ్బంది, జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, మోటుపలుకుల అజయ్, నిచ్చకోల గురుస్వామి పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు సరిపడ యూరియా ఉంది

- జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన



**బెల్లంపల్లి, జులై 2, (జనంసాక్షి):** రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సరిపడ యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఎరువుల దుకాణాల వద్ద మంగళవారం రైతులు క్యూ లైన్ వద్ద ఘర్షణకు దిగడంతో ఆమె ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, యూరియా, డీఏపి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్, డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఎరువులు, విత్తనాల సరఫరా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మరాదని, అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట బిమిని ఏడిఏ సురేఖ, మండల వ్యవసాయ అధికారిణి సృజన, ఏఈఓలు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, జూలై 2(జనంసాక్షి):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమీనాబాద్ గ్రామం నుండి దీక్షకుంట వరకు వయా దుబ్బతండా వరకు రూ. 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, ఎల్లయ్యగూడెం నుండి బాపునగర్ వరకు రూ. 2 కోట్ల 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, ఎల్లయ్యగూడెం నంబర్ టు కాలనీ నుండి అవుసలి తండా వరకు రూ. 2 కోట్ల 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, పాపయ్యపేట నుండి అయోధ్యపురం వరకు రూ. 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులు, అమీనాబాద్ నుండి శంకరం తండా వరకు రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, గొల్లపల్లి నుండి ఈర్య తండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు,ఈర్య తండా క్రాస్ రోడ్డు నుండి బాల్యనాయక్ తండా వరకు రూ. 1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, చెన్నారావుపేట నుండి కేసముద్రం రోడ్డు(తిమ్మరాయిని పహాడ్)క్రాస్ రోడ్డు నుండి చంద్రుతండా వరకు) పూర్తయిన బీటీ రోడ్డు, నెక్కొండ నుండి సంగెం రోడ్డు (చంద్రుగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) పూర్తయిన రోడ్డు, జల్లి నుండి లింగగిరి వరకు పూర్తయిన రోడ్డు, నెక్కొండ మండలం కేంద్రం ఆర్ అండ్ బి బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి( వయా పత్తిపాక) వరకు రూ. 4 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, సూరిపెల్లి నుండి చిన్నకొరుపోలు వరకు రూ. 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలలోని ప్రజల ఇబ్బందులు తప్పనున్నాయన్నారు. ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, రూపిక శ్రావణ్ కుమార్, బండి హరీష్, ఆర్అండ్ బి అధికారులు, కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన వసతి గృహాల్లో వైద్య శిబిరాలు

- గిరిజన బాలుర, బాలికల వసతి గృహాల్లో ఆహారాన్ని పరిశీలించిన వైద్యులు
- విద్యార్థులు వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**మంగపేట జూలై02(జనంసాక్షి):** మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుంచుపల్లి ఆశ్రమ పాఠశాలలో, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల తిమ్మంపేట ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పిహెచ్సిల మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ యమున, సోమ అఖిల తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు ఆదేశాల మేరకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ముందుగా వైద్యులు గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వారు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అలాగే గిరిజన వసతి గృహాల నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకు కాల్చి చల్లార్చిన నీటిని అందించాలని పౌష్టికాహారాన్ని వేడివేడిగా వండి పెట్టాలని అదేవిధంగా విద్యార్థులకు జ్వరల లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకురావాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చిన్నపాక యమున, సోమ అఖిల, చందా మనోజ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్స్ పద్మ, పద్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు నాగమణి, నవ్యరాణి, రజిత, సమ్మక్క, సత్యమ్మలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

– సిపిఐ వినతి



**బెల్లంపల్లి, జులై 2, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ బుధవారం సిపిఐ బెల్లంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. పలు వార్డులలో రోడ్లు బాగు చేయాలని, రోడ్లు లేని చోట కొత్తగా రోడ్లు వేయాలని, ప్రతి రోజు మం చినీరు సరఫరా చేయాలని, కాంటా నుండి కాల్ తెలుసు టెక్స్ ఫ్లై ఓవర్ వరకు రోడ్డు వెడల్పుతో ఉపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని, బజార్ ఏరియాలో వెహికల్ పార్కింగ్ స్థలమును ఏర్పాటు చేయాలని, బజార్ ఏరియాలో ఇరుకు గల్లీలలో మెట్లు గద్దెలు నిర్మించిన వాటి ని తొలగించాలని, బెల్లంపల్లి మాస్టర్ ప్లాన్ ప్రకారం గల్లీలలో రోడ్డు వెడల్పులు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య , బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజ్యం, బొంకూర్ రామచందర్, బండారి శంకర్, ఇనుముల రాజమల్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

– సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం



**బెల్లంపల్లి, జులై 2, (జనంసాక్షి):** ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కైరిగూడ ఉపరితల గనిపై గేటు మీటింగ్ లో కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సం స్థల రక్షణ, కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు. మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటికరణ నిలిపివేయాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొ ల్పాలని, ఉపాధి అవకాశాలను కల్పించాలని, 8 గంటల పని దినాన్ని పరిరక్షి ంచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయా లని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయ కులు పత్యం రాజబాబు, శివప్రసాద్, ఐఎఫ్టీయూ నాయకులు చాంద్ పాషా, శ్రీనివాస్, టీఎస్టీయూసీ నాయకులు మణి రాంసింగ్, మేకల రాజయ్య, తిరుపతి, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టేది ఎవరు? అధికారుల.? ప్రజాప్రతినిధుల...?

- **తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి,జూలై 02(జనంసాక్షి):** ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు ఎక్కువ ధరలకు ఇష్టానుసారంగా అమ్ముతున్నారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాలప్రకాష్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల పైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అంతే కాకుండా అధికారులు డిఇఓ, ఎంఈఓ పాఠశాలలను తనిఖీ చేయకుండా చూసి చూడనట్లు అధికారులు పట్టించుపోవడం లేదన్నారు.ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీలకు 25% పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో చేయడం జరిగింది.కానీ ప్రభుత్వ పాఠశాలల యజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల 25% సిట్టల్ను ఇవ్వడం లేదు దీనిపైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏంటి అన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రైవేటు పాఠశాలల యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం,ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ ,ఎస్టీ,బీసీ సామాన్య ప్రజలు ఆర్థికంగా, శారీరకంగా మానసికంగా అనేక ఇబ్బందులకు గురి అవుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది కానీ యజమాన్యం ప్రభుత్వ అధికారుల అండదండలతో విపరీతమైన ఫీజులు పెంచడం జరుగు తుందని తెలిపారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంపై తగు చర్యలు తీసు కొని సామాన్య ప్రజలకు అనుకూలంగా యజమాన్యం ఉండాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేశారు.

## అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు : గుమ్మడి సోమయ్య

- **పైడాకుల అశోక్ పై కక్ష సాధింపు కొరకే అసత్యపు ఆరోపణలు**



**మంగపేట జూలై 02(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పై కక్షపూరిత చర్యలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సొంత పత్రిక నమస్తే తెలంగాణ దినపత్రికలో ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్యపు ఆరోప ణలు చేయడం హేయమైనచర్యని ఎస్టీ సెల్ జిల్లాశాఖ అధ్యక్షుడు గుమ్మ డి సోమయ్య మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశ నిర్వహించగా ముఖ్యఅ తిథిగా ఎస్టీ సెల్ జిల్లాశాఖ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సొంత పత్రిక నమస్తే తెలం గాణ దినపత్రికలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌పై అసత్యపు ఆరోపణలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం వారు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంత్రి సీతక్క ఆదేశాలు తూచా తప్పకుండా అభివృ ద్ధి పనుల్లో ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజల సమస్యలు వెంట వెంటనే అధికా రులకు తెలుపుతూ సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తు న్నారని అలాంటి వ్యక్తిపై నాగయ్య అనే పేరుతో అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురించిన వార్తలపై సంస్థ బహిరంగ క్షమాపణలు తెలపాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ ఎదుగుదలను ఓర్వలేక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను ఎదు ర్కొనే శక్తి లేకనే ఇలా అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్
## టీచర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**తొర్రూరు, జూలై 1 (జనంసాక్షి):** ఈరోజు ,లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా తొర్రూర్‌లోని శివాలయంలో నూతన కార్యవర్గ సభ్యులు పూజలు నిర్వహించి ప్రతిరోజు ఆ ఈశ్వరుని పూజ కోసం సంవత్సరానికి సరిపోను పూజా సామాగ్రిని అందించడం జరిగింది.పూజా రిని నూతన వస్త్రాలతో సత్కరించడం జరిగింది.ఈరోజు జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా తొర్రుర్ పట్టణంలో ప్రజలకు విశేష సేవలు అంది స్తూ ప్రజల ఆరోగ్యంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ప్రముఖ వైద్యులను సత్కరించ డం జరిగింది మొదటగా డాక్టర్ ఉపేందర్ , లయన్ డాక్టర్ పి కిరణ్ కుమార్‌ని , డాక్టర్ అలువాల విజయ్ కుమార్ని , డాక్టర్ కార్తీక్ ,మిథాలీ ముఖర్జీ దంప తులను , తొర్రూర్ లో నూతనంగా విచ్చేసిన ఎండి ఫిజీషియ న్ డాక్టర్ సురేష్ నాయక్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి సీట్లు పంచిపెట్టి శుభాకాం క్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్య దర్శి ఇల్లందుల శ్రీనివాస్ ,కోశాధికారి తోట రమేష్ ,పూర్వ అధ్యక్షులు చింత ల సురేష్ , యాకయ్య , పూర్వ ప్రధాన కార్యదర్శి వెళిదే సురేష్ పాల్గొన్నారు.

## అదనపు బాధ్యతలు తీసుకున్న మడవి దౌలత్



**చింతల మానేపల్లి జూన్9 (జనంసాక్షి):** మండల ంలో అదనపు తాసిల్దార్ బాధ్యతలు తీసుకున్న మడవి దౌలత్, నెల క్రితం వచ్చిన తాసిల్దార్‌కే రమేష్ బదిలీపై మంచిర్యాల జిల్లా కేంద్రనికి వెళ్ళగా, ఇదే మండలం డిటి గా పనిచేస్తున్న డౌలత్ కు చింతలమనేపల్లి తాసిల్దారుగా అదనపు బాధ్యతలు తీసుకున్నట్లుగా రెవెన్యూ అధికారులు అధికారులు తెలిపారు.

## నంబర్ వన్ కాలనీలో విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు



**చెన్నారావుపేట, జూలై 2 (జనంసాక్షి):** చెన్నారావుపేట గ్రామంలోని నంబర్ వన్ కాలనీలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు చేపడుతున్నారని ఫ్రెండ్స్ యూత్ బాధ్యులు బుధవారం తెలిపారు. నంబర్ వన్ కాలనీలో గుడుం బా అమ్మకాలు చేపట్టడం మూలంగా కొంతమంది గుడుంబాకు బానిసలై అనారోగ్యాల పాలై ప్రాణాలు సైతం కోల్పోతున్నారన్నారు.ఈ విషయంలో గతంలో ఎక్సైజ్ శాఖ వారు అడపా దడపా దాడులు చేసి పట్టుకోని వెళ్ళడం తప్ప పూర్తి గుడుంబా నిర్మూలన చేపట్టడం లేదన్నారు. గుడుంబా అమ్మకాలు చేపట్టే వారిపై ఎక్సైజ్ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగ రావు, సాధు రాజు, అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, మాజీ అధ్యక్షులు బారపాక నవీన్, మదాసి ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, ప్రధాన కార్యదర్శి చాతాల్ల గణేష్, బొమ్మకంటి సాగర్, సందీప్, పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని సరళ



**చెన్నారావుపేట, జూలై 2(జనంసాక్షి):** ఉపాధ్యాయులు విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని సరళ అన్నారు. బుధవారం మండలంలోని భోజేరువు (బొజ్జాయిలు) ప్రాథమికోన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థి లకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనా న్ని అందించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రతిరోజూ సమయపాలన పాటించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎర్ర రవీందర్, ఉపాధ్యాయులు విజేందర్ రావు, పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లకు ఈ పాస్ యంత్రాలు పంపిణీ




**బెల్లంపల్లి, జులై2,(జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం బిమిని డివిజన్ లోని నెన్నెల, కన్నెపల్లి, బిమిని, వేమనపల్లి మండలాల ఎరువుల డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన ఈ పాస్ యంత్రా లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనా ల పంపిణీ పారదర్శకంగా ఉండేందుకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్, డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు.ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే లైసెన్సు రద్దు చేయడ ంతో క్రిమినల్ కేసు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్ర మంలో బిమిని ఏడిఏ సురేఖ, ఏఓ టెక్నికల్ శ్రీనివాస్, డివిజనల్ లోని మండల వ్యవసాయ అధికారులు ప్రశాంత్, యమున, డివిజన్ లోని ఏఈఓలు, డీలర్లు పాల్గొన్నారు.

### పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ ఆఫీస్‌లో
## అధికారులతో ఎమ్మెల్యే జీఎస్సార్ సమీక్షా సమావేశం



**భూపాలపల్లి, జూలై 2 (జనంసాక్షి):** బుధవారం ఉదయం హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈఎన్‌సీ కనకరత్నం, ఎస్‌ఈ చక్రవర్తి, ఈఈ వెంకటేశ్వర్లు, పలువురు డీఈలు, ఏఈలతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో భూపాలపల్లి నియోజకర్గంలో పలు గ్రామాలల్లో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన గుత్తేదారు లతో నాణ్యతతో పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. రంగాపురం - రేపాకపల్లి గ్రామాల మధ్య కొత్తగా హైలెవల్ వంతెన అవసరం ఉందని ఎమ్మెల్యే ఈఎన్‌సీ కి సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఈఈ ని కోరారు. వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతు లు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.భూపాలపల్లిలో పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం తో పాటు రేగొండలో సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**శాయంపేట, జూలై 2(జనంసాక్షి):** శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బుధవారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కుల పెద్దమనుషులు మోరే రాజయ్య మాట్లాడుతూ ముదిరా జ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి బోనాలను ప్రతి ఏట ఆడపడుచులు నైవేద్యం వండుకొని బోనాలను ఎత్తుకొని డీజే డప్పు సప్పుల్లా మధ్య ఊరేగింపుగా పెద్ద మ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి దేవతకు నైవేద్యాన్ని సమర్పిస్తారు. ప్రజలు ఆయురారో గ్యాల తో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఎల్ల వేళలా ఉండాలని వేడుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మోరే శ్రీను,కూరాకుల రాజు, సామంతుల సురేష్, బల్ల శ్రీను, కూరాకుల సంతోష్, మోరే శ్యాంసుందర్, తుమ్మల శ్రీపాల్, బోయిన పైడి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



**నేరడిగొండ జూలై1(జనంసాక్షి):** మండల ంలోని సావుర్గాం గ్రామానికి చెందిన ఇందర్ నాయక్ కొడుకు సందీప్ ఇటీవల అనారోగ్య ంతో మృతి చెందారు.మంగళవారం రోజు న ఇట్టి విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ బాధితుడి ఇంటికెళ్ళి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు సీనియర్ నాయకులు గుడాల శేఖర్ యువ నాయకులు యండి సద్దాం మౌలానా ఉన్నారు.

# వరద నియంత్రణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి సమీక్ష

- **లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలి**



**నిర్మల్ రూరల్,జూలై 2(జనంసాక్షి):** గోదావరి,కృష్ణా నదీ పరివాహక జిల్లాల కలెక్టర్లు వరద నివారణ చర్యలకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధవారం హైదరాబాద్‌లోని డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి,తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అధిక వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా కొనసాగించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇంటి కల సాకారం కావాలని మంత్రి ఆదేశించారు.అలాగే భూభారతి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్లకు సూచించారు.ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో వరద నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. సమగ్ర విపత్తు నిర్వహణ పుస్తకాన్ని ఇప్పటికే రూపొందించినట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దశలవారీగా కొనసాగుతోందని,అర్హులైన వారందరికీ సొంత ఇల్లు కల్పించేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.జిల్లాలో భూభారతి చట్ట అమలులో భాగంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి ప్రజల దరఖాస్తులను స్వీకరించామని,నోటీసులు జారీ చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏరియా అధికారులతో జిఎం సమీక్ష సమావేశం

- **సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిఎం శ్రీనివాస్**



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశం మందిరంలో జూన్ మాసంలో ఏరియా సాధించిన ఉత్పత్తి ఉత్పాదకత, జూలై 9వ తేదీన వివిధ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై,బొగ్గు నాణ్యత, పర్యావరణ సంబంధిత అంశములపై జిఎం శ్రీనివాస్ ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో జూన్ మాసంలో సాధించిన ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షించి, జూలై మాసంలో సాధించవలసిన ఉత్పత్తి ఉత్పాదకత పై ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, జూలై మాసంలో వర్షాలు పడే అవకాశం ఉండడం వలన ఉపరితల గనులలో ఉత్పత్తికి ఆటంకం కలుగకుండా వర్షపు నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటికి పంపిస్తూ, సాధించవలసిన ఉత్పత్తిని సాధించడానికి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, వివిధ కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన సమ్మె రోజున తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగింది.శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు సరైన సమయంలో నాణ్యమైన బొగ్గును రవాణా చేయాలని బొగ్గు నాణ్యతే సింగరేణి ముఖ్య ధ్యేయమని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి పాటుపడాలని, సంస్థ పర్యావరణానికి పరిశుభ్రతకు కావలసిన అన్ని సదుపాయాలు చేస్తుందని గుర్తు చేశారు.ఈకార్యక్రమంలోసత్యనారాయణ, ఏజెం ట్లు రాజేందర్, శ్రీధర్, రవి కుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంక టేశ్వర్లు, డీజీఎంలు అనిల్ కుమార్, ఆనందకుమార్ ,హరినారాయణ, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, వివిధ గనుల మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యువ నాయకుడు మనోరంజన్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 02(జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ కళాశాల అధ్యాపకుడు గంగుల గంగాధర్ రెడ్డి తండ్రి అయిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగుల నర్సింహారెడ్డి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు,రియల్ ఎస్టేట్ వ్యాపారి, సివిల్ కాంట్రాక్టర్ గంగుల మనోరంజన్ రెడ్డి బుధవా రం గ్రామానికి చేరుకొని గంగుల నరసింహారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మనోరంజన్ రెడ్డి తో పాటు,మారబోయిన దశరథ్,దేవేందర్ రెడ్డి, భరత్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



**పాలకుర్తి, జూలై 02(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బ్యాండ్ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి. అబ్బాస్‌అలీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆయన కుమారుడు ఎండి, మాశూక్ చిన్ననాటి స్నేహితులు (క్లాస్మేట్స్) బాధిత కుటుంబానికి బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితుడు మాశూక్ తండ్రి అబ్బాస్‌ఆలీ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సోమన్న,ఆవిరినేని పోతనరావు, వీరమనేని గోపి రావు, రామగిరి నాగరాజు, ఉన్నారు.

## ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- **కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వం**
- **నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి**
- **కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**




**భూపాలపల్లి, జూలై 2 (జనంసాక్షి):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, పసునూటి రాజేందర్, బడి తలసమ్మ య్య, కంపేటి రాజయ్య లు పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియాలోని కెటికె ఓసి2, కేటీకే ఓసి3లో ఫిట్ సెక్రటరీలు తోట రామ్ చందర్, మధు గాని విజేందర్‌ల అధ్యక్షతన నిర్వహించిన ద్వార (గేట్ మీటింగ్) సమావేశాలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడు తూ..గత కొన్ని సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా బిజెపి ప్రభుత్వం విభజించి కార్మిక హక్కులను హరించి వేస్తుందని వారు మండిపడ్డారు. ఇలాంటి కార్మికులకు హాని చేసే నల్ల చట్టాలను కేంద్రం వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు భూపాలపల్లి ఏరియాలోని కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని సార్వత్రిక ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు టోకెన్ సమ్మెతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి కార్మిక శక్తి ఏంటో నిరూపించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మోట పలుకుల రమేష్,సింగ్, చేరాలు, పాల్గొన్నారు.

## యువకుడి హత్య కేసులో పలువురు అరెస్టు



**కొమురంభీం ఆసిఫాబాద్ ,జిల్లా బ్యూరో జులై 2(జనంసాక్షి):** ఫైల్ నెంబర్ 3.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం కొండపల్లి గ్రామంలో గత నెల జూన్ 30 వ తేదీన రాత్రి జరిగిన యువకుడి హత్య కేసులో గ్రామానికి చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. గ్రామానికి చెందిన దీకొండ శ్రీధర్ (27) అదే గ్రామానికి చెందిన పొట్టే రజిత తో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నారు. దీంతో రజిత భర్త రాజన్న, అతని అన్న లచ్చన్న పథకం ప్రకారం ది కొండ శ్రీధర్ ను కొండపల్లి గ్రామంలోని రజిత తండ్రి ఇంటి వెనక ప్రదేశంలో శ్రీధర్ పై గొడ్డన్లతో దాడి చేసి హత్య చేసినట్లు కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. దీంతో పొట్టి రాజన్న, లచ్చన్న, రజిత లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాసరావు వివరించారు. కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశంలో పెంచికల్పేట్ సబ్ ఇన్స్పెక్టర్ కొమురయ్య, కాగజ్ నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ సందీపులు పాల్గొన్నారు.

## రైతులను వేధిస్తున్న ఎరువుల కొరత

- **యూరియా బస్తాలు దొరకక వెళ్లిపోయిన రైతులు**



**కొమురం భీం ,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూలై 2 (జనంసాక్షి):** ఫైల్ నెంబర్ 2 కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని రైతులు ఎరువుల కొరత వల్ల సతమతమవుతున్నారు. బుధవారం కాగజ్ నగర్ (కొత్తపేట) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్) వద్ద పంపినవుతున్న ఎరువుల కోసం వందలాదిమంది రైతులు లైన్ కట్టారు. కానీ మధ్యాహ్న వరకు యూరియా బస్తాలను పి ఎస్ సి ఎస్ అధికారులు పంపిణీ చేశారు. అనంతరం ఇంకా చాలామంది రైతులకు యూరియా బస్తాలు లభించలేదు. దీంతో వందలాది మంది రైతులు యూరియా బస్తాలు తీసుకోకుండానే వెళ్లిపోయారు. వారికి సహకార సంఘం అధికారులు మళ్లీ ఈనెల 4వ తేదీ న తిరిగి పంపిణీ చేస్తామని, ఆలోపు యూరియా బస్తాలు వస్తాయని తెలిపారు. దీంతో చేసేది ఏమి లేక.. గత 2 రోజులుగా తిరుగుతున్న రైతులకు నిరాశ మిగిలింది. అక్కడ వ్యవసాయం పనులు వదిలిపెట్టి, ఇక్కడ యూరియా బస్తాలు సైతం దొరకపోవడంతో వారు బిక్క ముఖంతో బాధపడుతూ వెళ్లిపోయారు.

## గంజాయి అక్రమ రవాణా నిందితులను పట్టుకున్నారు



**భూపాలపల్లి, జూలై 2 (జనంసాక్షి):** నిషేధిత గంజాయి అక్రమ రవాణా, అమ్మకానికి పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై భూపాలపల్లి పోలీస్, భూపాలపల్లి టాస్క్ ఫోర్స్ వారు సంయుక్తంగా తనిఖీ నిర్వహించి, నలుగురు నిందితులను స్వర్ణ కౌంటీ వెంచర్, బాంబులగడ్డ శివారులో పట్టుకున్నారు. ఒక వ్యక్తి పరారయ్యాడు. దొరికిన వారి వివరాలు దేవర కిషోర్ తండ్రీ ఎల్ల స్వామి, కీసర పవన్ తండ్రీ శ్రీనివాస్, తుటి విజయ్ తండ్రీ రవికుమార్, సాయి ప్రకాష్ తండ్రీ వెంకటేశ్వర్లు, మోకిడి అజయ్(పరారీ లో ఉన్నాడు).నిందితుల వద్ద 3 కిలోల 135 గ్రాముల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద గల గంజాయి విలువ సుమారు రూ. 1.56 లక్షలు.విచారణలో నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి భూపాలపల్లి పరిసరాల్లో అమ్మే యత్నం చేస్తున్నట్లు ఒప్పుకున్నారు.ఈ ఘటనపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, అలాగే గంజాయి నిషేదిత పదార్థాలు వాడిన, విక్రయించిన వారి మీద చర్యలు తీసుకుంటామని , ఎవరికైనా గంజాయి సంబందిత సమాచారం తెలిస్తే తెలపగలరు అని భూపాలపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ డి. నరేశ్ కుమార్ ప్రకటనలో తెలిపినారు.